విశాలాంధ్ర

శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు జిల్లా

సోమవారం 14, అక్టోబరు -2024 4 పేజీలు

ధనలక్ష్మి రూపంలో భక్తులకు దర్శనం

విశాలాంధ్ర- మనుబోలు: మనుబోలు కోదండరామపురం లోని దసరా చావిడి లో శనివారం విజయదశమి సందర్భంగా అమ్మవారు ధనలక్ష్మి రూపంలో భక్తులకు దర్శనం మిచ్చింది. అర్చకులు సాయి కుమార్ శర్మ ప్రత్యేక పూజలు నిర్వహించి మహిళల చేత సామూహిక కుంకు మార్చన కార్యక్రమాన్ని చేయించారు. ఉభయకర్తలగా సుశ్రుత ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ కరస్పాండెంట్ ముంగర విజయభాస్కర్ రెడ్డి విజయమ్మ దంపతులు వ్యవహరించారు. భక్తులకు తీర్థ ప్రసాదాలు పంచి పెట్టారు.

జిల్లాకు భారీ వర్షాల హెచ్చరిక నేపథ్యంలో

అధికార యంత్రాంగం అప్రమత్తంగా ఉండాలి

- ప్రాణ నష్టం జరగకుండా అన్ని ముందస్తు చర్యలు
- మత్స్య కారులు సముద్రంలో వేటకు వెళ్ళారాదు.
- నేడు ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం రద్దు
- నెల్లూరు జిల్లా కలెక్టర్ ఆనంద్ వెల్లడి

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు : అల్పపీడనం ,తుఫాను ప్రభావం వల్ల రాబోయే 3 రోజులు జిల్లాలో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున అధికార యంత్రాంగం మంతా అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్. ఒ.ఆనంద్ అధికారులను ఆదేశించారు. ఆదివారం ఉదయం వెబెక్స్ ద్వారా అధికారులతో సమావేశమైన కలెక్టర్, భారీ వర్షాల హెచ్చరిక నేపథ్యంలో అధికారులకు పలు సూచనలు, ఆదేశాలు ఇచ్చి అధికార యంత్రాంగాన్ని అప్రమత్తం చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రాబోయే మూడు, నాలుగు రోజులు అధికార యంత్రాంగం అప్రమత్తంగా ఉండాలన్నారు. భారీ వర్షాలు,తుఫాను వచ్చి నట్లయితే ఎలాంటి పరిస్థితినైనా ఎదుర్కో వడానికి అధికార యంత్రాంగం సిద్ధం గా ఉండాలని సూచించారు.

కలెక్టరేట్‌లో కంట్రోల్ రూం ఏర్పాటు :

నెల్లూరు కలెక్టర్ కార్యాలయంలో 0861-2331261. 799557 6699 -1077 నెంబర్లు నిరంతరం పనిచేసేలా కంట్రోల్ రూమ్ ఏర్పాటుచేసి, మూడు షిఫ్టులలో సిబ్బందికి డ్యూటీలు వేసినట్లు కలెక్టర్ చెప్పారు. డివిజన్ మండల కేంద్రాల్లో కంట్రోల్ రూమ్లు ఏర్పాటు చేయాలని ఆర్డీవోలు, తహసీల్దార్ లకు కలెక్టర్ ఆదేశించారు. మత్స్యకారులు సముద్రంలో వేటకు వెళ్ల రాదని, సముద్రంలో వేటకు వెళ్లి ఉంటే వెంటనే తిరిగి బయటకు రావాలని సూచించారు. వేటకు ఎవరు వెళ్ళారో ఆరా తీసి తిరిగి వచ్చే విదంగా మత్స్య శాఖ అధికారులు చర్యలు తీసు కోవాలన్నారు.పోలీస్, రెవెన్యూ ,ఇరిగేషన్ అధికారులు పెన్నా నది గట్లను పరిశీలించాలని, పెన్నా నది గట్లు బలహీనంగా ఉన్నా, గుండ్లు పడే అవకాశం ఉన్న ప్రాంతాలను గుర్తించి గండ్లు పడకుండా అన్ని ముందస్తు చర్యలు తీసుకోవాలన్నారు. తీర ప్రాంత గ్రామాల్లో టామ్ టామ్ ద్వారా, మైక్ ప్రచారం ద్వారా ప్రజలను అప్రమత్తం చేయాలని, భారీ వర్షాలు, తుఫాను సంభవిస్తే సురక్షిత ప్రాంతాలకు చేరుకోవాలని, తీర ప్రాంతంలో పూరి గుడిసెలు ,తాటాకు ఇళ్లలో ఉండే ప్రజలు పక్కా భవనాల్లో,తుఫాన్ షెల్టర్లకు వెళ్లేలా అప్రమత్తంగా ఉంటూ అవగాహన కల్పించాలన్నారు.సోమశిల ప్రాజెక్టు నీటి మట్టాలను తెలుసుకుంటూ, పెన్నా నదికి వరద వస్తే నదీ పరివాహక ప్రాంతంలో ముంపుకు గురి అయ్యే గ్రామాల ప్రజలను అప్రమత్తం చేయాలని ఆత్మకూరుకు ఆర్డీఓకు

2

వెట్టిచాకిరి బాకీకి భర్త నిర్బంధం.. భార్య ఆత్మహత్య

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు : వెట్టిచాకిరి బాకీ నిమిత్తం భర్తను నిర్బంధం చేయడంతో వివాదం తలెత్తి,కుటుంబ పోషణకష్టమై భార్య ఆత్మహత్య కుపాల్పడినట్లు తెలుస్తోంది.ఈ సంఘటన రాపూరు మండలం మద్దెల మడుగు సమీపంలో చోటు చేసుకున్నది. డక్కిలి మండలం దండోలు గ్రామానికి చెందిన గిరిజన కుటుంబం ఏకోలురవీంద్ర, చెంచులక్ష్మి భార్యా భర్తలను రాజంపేట సమీపంలోని ఓగ్రామం వద్ద సిమెంట్ అచ్చులు తయారీకి పనుల కోసం యజమాని వెంకటసుబ్బారెడ్డి తీసుకెళ్లాడు. సరైన కూలీలు రాకపోవడంతో భార్యా భర్తలు రాపూర్ మండలం మద్దుల మడుగు వద్ద వేరే పనిలో చేరి బకాయి నిమిత్తం కొంత మొత్తాన్ని యజమానీ సుబ్బారెడ్డికి పంపించారు. అయినప్పటికీ అంగీకరించని వెంకటసుబ్బారెడ్డి కొంతమందితో కలిసి ఇటీవల మద్దెల మడుగు వద్దకు వచ్చి భర్త ఏకోలు రవీంద్రను బలవంతంగా తీసుకెళ్లాడు. వారం గడిచినా భర్తవివాదం కొలిక్కి రాలేదు. దీంతో భయాందోళనకు గురైన భార్య చెంచులక్ష్మి శనివారం రాత్రి ఆత్మహత్యకు పాల్పడింది. మొదట రాపూరు ఆసుపత్రికి తరలించగా పరిస్థితి విషమంగా ఉండడంతోవైద్యులుగూడూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అక్కడ ఆమె చనిపోయినట్లుగా వైద్యులు

2

ఎంపి వేమిరెడ్డితో పిసిబి చైర్మన్ డాక్టర్ పి క్రిష్ణయ్య భేటీ

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు : ఆంధ్రప్రదేశ్ కాలుష్యనియంత్రణ మండలి చైర్మెన్ డాక్టర్ పి క్రిష్ణయ్యఎంపి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డిని మర్యాద పూర్వకంగా కలిశారు. పి సి బి చైర్మన్ హోదాలో తొలిసారిగా నెల్లూరు విచ్చేసిన క్రిష్ణయ్య మాగుంట లే అవుట్ లోని వేమిరెడ్డి నివాసానికి విచ్చేసి నెల్లూరు ఎంపి, కోవూరు ఎమ్మెల్యేలైన వేమిరెడ్డి దంపతులతో పారిశ్రామిక అభివృద్ధికి సంబంధించి పలు విషయాలపై చర్చించారు. కాలుష్య రహిత పరిశ్రమల స్థాపనే లక్ష్యంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చేస్తున్న కృషినిఈసందర్భంగాప్రస్తావించారు. పర్యావరణ హితం దిశగా ఆంధ్రప్రదేశ్ కాలుష్య నియంత్రణ మండలి చేస్తున్న కృషిని ఆయనవివరించారు. పిసిబి చైర్మన్ డాక్టర్ పిక్రిష్ణయ్యవెంట నెల్లూరు డిప్యూటీ మేయర్ రూప్ కుమార్ యాదవ్ వున్నారు.

ఇసుక రీచ్‌లు లేని ప్రాంతాలలో ప్రభుత్వమే డంప్ చేసి ప్రజలకు అందజేయాలి

సిపిఐ నెల్లూరు జిల్లా కార్యదర్శి దామా అంకయ్య డిమాండ్

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు : నెల్లూరుజిల్లాలో ఇసుకరీచ్యులకు దూరంగాఉండే ప్రాంతాలలో ఇసుకను ప్రభుత్వమే డమ్ చేసిఅక్కడ పంపిణీ చేసే విధంగా చర్యలు చేపట్టాలని సిపిఐ జిల్లా కార్యదర్శి దామా అంకయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం నెల్లూరులోని సిపిఐ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం ఇసుక రీచ్ లు ఉన్న ప్రాంతాలకు ఇసుక తీసుకుని వెళ్లాలంటే ట్రాక్టర్, లారీ బాడుగలు చాలా ఎక్కువ కావడంతో సామాన్య ప్రజలు పలు ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు అలాగే ఇసుక అవసరం ఎవరికైతే ఉందో వారికి మాత్రమే ఇసుక కేటాయించాలని కానీ కొన్ని ప్రాంతాలలో స్థానిక అధికార పార్టీకి చెందిన నాయకులు కొంతమంది వారి అధికార ప్రభావంతో ఇసుకను అవసరం లేకున్నా వారి పేరు మీద రిజిస్టర్ చేసుకోవడం ఆ ఇసుకను బయటకు తీసుకొని వచ్చి అధిక రేటుకు అమ్మడం జరుగుతుందని కనుక ప్రభుత్వమే ఇసుక రీచ్లకు దూరంగా ఉండే ప్రాంతాలకు ఇసుకను తరలిస్తూ అక్కడ ప్రభుత్వ అధికారులు వచ్చే ఎవరికైతే ఆ ప్రాంతంలో ఇసుక అవసరం ఉన్నదో వారికి అందే విధంగా చర్యలు చేపట్టాలని తద్వారా సామాన్య ప్రజలకు ఇసుక కొనుగోలు విషయంలో ప్రభుత్వం చెప్పే రాయితీ లభిస్తుందని అలా కాని పక్షంలో ఇసుక ధర కంటే వాహనాలకు చెల్లించే బడుగులు మూడు నాలుగు ఇంతలు అధిగం కావడం జరుగుతోందని అంకయ్య అన్నారు. రైతు సంఘం జిల్లా అధ్యక్షులు షేక్షాన్వాస్ మాట్లాడుతూ ప్రభుత్వం అధికారం చేపట్టి వందరోజుల సంబరాలు అయితే జరుపుకుంటున్నారు కానీ సామాన్య ప్రజలకు ఇసుక అందించడంలో మాత్రం పూర్తిగా వైఫల్యం చెందాలని తక్షణం అధికారులు ఈ విషయంపై దృష్టి పెట్టి సామాన్య ప్రజలకు ఇసుకను అందించే విధంగా ఏర్పాటు చేయాలని అలాకాని పక్షంలో జిల్లాలో భవన నిర్మాణ కార్మికులు రోడ్డున పడేందుకు అవకాశం ఉన్నదని షాన్ వాస్ అన్నారు. సిపిఐ నగర సహాయ కార్యదర్శి సయ్యద్ సిరాజ్ మాట్లాడుతూ ఇసుక పంపిణీ విషయంలో గత ప్రభుత్వం నిర్ణయాలు సరికాదని చెప్పిన కూటమి ప్రభుత్వం ఈరోజు తాము చేస్తున్నటువంటి విధానాలకు చెప్పిన మాటలకు పొందుతున్న లేకుండా ఉందని కనుక సామాన్య ప్రజలకు ఇసుకను తక్కువ ధరకు అందుబాటులో ఉండే విధంగా ప్రభుత్వం చర్యలు చేపట్టాలన్నారు అలా కాని పక్షంలో భారత కమ్యూనిస్టు పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఉద్యమం చేపట్టడం జరుగుతుందని వారు ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

వెట్టిచాకిరి బాకీకి భర్త నిర్బంధం.. భార్య ఆత్మహత్య

(మొదటి పేజీ తరువాయి)
ధృవీకరించారు ఇదే విషయమై బాధితులు కుటుంబం రాపూరు పోలీస్ స్టేషన్‌లో పోలీసులకు ఫిర్యాదు చేసింది. ప్రజాసంఘాల దృష్టికి విషయం తెలియడంతో రాష్ట్ర యానాది సంఘం అధ్యక్షులు కేసి పెంచలయ్య స్పందించి ఉన్నతాధికారుల దృష్టికి విషయాన్ని తీసుకువెళ్లి బాధితుల పక్షాన అండగా నిలిచారు. న్యాయం చేయాలని అధికారులకు విజ్ఞప్తి చేశారు. వాస్తవాలు సమగ్రంగా విచారించి వెట్టి చాకిరి చేయించి గిరిజన మహిళ ఆత్మహత్యకు కారణమైన యజమాని వెంకటసుబ్బారెడ్డిని వెంటనే అరెస్టు చేయాలని బాధిత కుటుంబానికి ప్రభుత్వం న్యాయం చేయాలని వారు డిమాండ్ చేస్తున్నారు.

అధికార యంత్రాంగం అప్రమత్తంగా ఉండాలి

(మొదటి పేజీ తరువాయి)

సూచించారు. యజమానులతో మాట్లాడి బోట్లు,జెసిబిలు, సిద్ధంగా ఉంచుకోవాలన్నారు. వాటి తరలింపుకు వాహనాలను,మనుషులను సిద్ధం చేసుకోవాలన్నారు.నిత్యావసరాలు, ఆహార పదార్థాలు, పాలు, కూరగాయలు , వాహనాలు, డీజిల్ సిద్ధంగా ఉంచేలా ముందస్తు చర్యలు చేపట్టాలన్నారు. ఈ మేరకు స్వచ్ఛంద సంస్థల సహకారం తీసు కావాలన్నారు. ఓవర్ హెడ్ ట్యాంకులలో ముందుగానే త్రాగు నీటినీ నింపుకోవాలన్నారు. అధికారులందరూ హెడ్ క్వార్టర్స్ లోనే వుండాలని,జిల్లా స్థాయి నుండి గ్రామస్థాయి వరకు సెలవులో ఉన్న అధికారులు, సిబ్బంది సెలవులు రద్దు చేసుకుని హెడ్ క్వార్టర్స్ లో అందుబాటులో ఉండాలని సూచించారు. ఆసుపత్రులలో అత్యవసర మందులు, పాము కాటు మందులు అందుబాటులో ఉంచాలన్నారు. %=ఒడీ%, విద్యుత్,ఇరిగేషన్,రెవిన్యూ శాఖల తో పాటు ఇతర అధికార యంత్రాంగ మంతా అప్రమత్తంగా వుండాలని అన్నారు. ప్రతి మండలానికి ప్రత్యేక అధికారులను నియమించినట్లు కలెక్టర్ చెప్పారు. అన్ని శాఖల అధికారులు సిబ్బంది సమన్వయంతో పని చెయ్యాలని ,ఒక్క ప్రాణ నష్టంగాని, పశు నష్టం గాని జరగకుండా చూసేందుకు పూర్తిస్థాయిలో సిద్ధంగా ఉండాలని సూచించారు. ఈ వెబెక్స్ లో జిల్లా ఎస్పీ కృష్ణ కాంత్,జాయింట్ కలెక్టర్ కార్తీక్,జిల్లా అధికారులు ,మండల అధికారులు పాల్గొన్నారు.

శరన్నవరాత్రి ఉత్సవాల్లో భద్రకాళి అవతారం

విశాలాంధ్ర - రాపూరు : రాపూరు మండలంలోని ఓబులాయపల్లి లోని భద్రకాళీ దేవి ఆలయంలో జరుగుతున్న శరన్నవ రాత్రి ఉత్సవాలలో 10 వ రోజు శనివారం భద్రకాళీ అవ తారంలో భక్తులు దర్శించుకోనితీర్ధ ప్రసాదాలు స్వీక రించారు అమ్మవా రిని అత్యంత వైభవంగా అలంకరించారు భక్తులు నేత్రానందంగా భద్రకాళీదేవి అవతారంలో దర్శించుకోని అమ్మవారి కృపాకటాక్షలకు పాత్రులైనారు.

మహిషాసురమర్ధినిగా అమ్మవారి దర్శనం

విశాలాంధ్ర-కావలి : కావలి పట్టణంలోని వడ్డిపాలెంలో కనకదుర్గా అమ్మవారు ఆలయంలో, గ్రామ దేవత కళుగోళ శాంభవీ ఆలయంలో దసరా పర్వ దినం రోజు దుష్టుడైన మహిషాసరుడిని అంతమొందించిన భీకర శక్తి స్వరూపిణి మహిషాసుర మర్ధిని రూపంలో అమ్మవారు దర్శనమిచ్చారు. శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా శనివారం అమ్మవారు తొమ్మిదవ అలంకారంగా మహిషాసురమర్ధిని అవతారంలో భక్తులకు దర్శనమిచ్చారు. భక్తులు అమ్మవారిని దర్శించుకున్నారు. తండోపతండాలుగా భక్తులు తరలి రావడంతో ఆలయాలు కిక్కరిసిపోయాయి. కాగా అమ్మవారికి గ్రామోత్సవం నిర్వహించారు.

మైపాడు రోడ్డు ఫోర్ లైన్ విస్తరణ పనుల ప్రారంభం..ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు : ఫోర్ లైన్ రోడ్డు నిర్మాణం మైపాడు సాగర తీరంలో పర్యాటక అభివృద్ధికి కీలక మలుపు అన్నారు కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి గారు. నెల్లూరు మైపాడు మధ్య నిర్మాణం తలపెట్టిన ఫోర్లైన్ రోడ్డు విస్తరణ పనులనుఆమె ప్రారంభించారు. ఇందుకూరుపేట మండలం నరసాపురం వద్ద ఫోర్ లైన్ విస్తరణ పనుల భూమిపూజ కార్యక్రమానికి విచ్చేసిన ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి గారికి సీనియర్ నాయకులు దువ్వూరు కళ్యాణ్ రెడ్డి ఆధ్వర్యంలో ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఇందుకూరుపేట మండల అభివృద్ధికి మైపాడు రోడ్డు విస్తరణ ఎంతో దోహద పడుతుందన్నారు. మైపాడు బీచ్ సందర్శించే పర్యాటకులకే కాకుండా గంగపట్నం వెళ్లే శ్రీ చాముండేశ్వరి అమ్మవారి భక్తులకు ఈ రోడ్డు తో ఎంతో ప్రయోజనకరంగావుం టుందన్నారు. వందలకొద్దివాహనాలతో నిత్యం రద్దీగా వుండే మైపాడు రోడ్డు విస్తరణతో రోడ్డు ప్రమాదాలు తగ్గడమే కాకుండా ఈ ప్రాంత రైతాంగం, మత్స్యకారులకు ఉపయోగకరంగా ఉంటుందన్నారు. మైపాడురోడ్డు ఫోర్ లైన్ విస్తరణ పనులకు సంబంధించి సెంట్రల్ రోడ్ అండ్ ఇంఫ్రాస్ట్రక్చర్ ఫండ్స్ ద్వారా కేంద్రం నుంచి 48 కోట్ల రూపాయలు నిధులు సాధించడంలోదువ్వూరు కళ్యాణ్రెడ్డిపాత్ర అభినందనీయమన్నారు. నాణ్యతాప్రమాణాలతో రోడ్డు నిర్మాణంచేసి ప్రజలకు అసౌకర్యంకలగకుండా త్వరితగతినపూర్తి చేయాలని కోరారు. కోవూరునియోజకవర్గపరిధిలోని గ్రామీణరోడ్ల నిర్మాణానికి సంబంధించి64కోట్లరూపాయల వ్యయంతోఅంచనాలురూపొందించిఉన్నామని త్వరలోనే టెండర్లు పిలిచి పనులు ప్రారంభిస్తామన్నారు. గత కోనేళ్ళుగా కనీస మెయింటెనెన్స్ లేక దెబ్బదిన్న రహదారుల ప్యాచ్ వర్కులు ప్రభుత్వ పరంగాను కొన్ని అత్యవసరమైన పనులను విపిఆర్ ఫౌండేషన్ ద్వారా చేయిస్తున్నామన్నారు. గత ఐదేళ్లుగా కోవూరు నియోజకవర్గ పరిధిలో సాగునీటి కాలువల మరమ్మత్తుల విషయంలోఒక్క పని జరిగిన దాఖలాలు లేవన్నారు. చంద్రబాబు నాయుడు నేతృత్వంలో మన ప్రభుత్వం అధికారంలోనికి రాగానే నియోజకవర్గ వ్యాప్తంగా సాగునీటికాలువలమరమత్తులు జరుగుతున్నా యని కొన్ని అత్యవసర సందర్భాలలో రైతుల విజ్ఞప్తి మేరకు విపిఆర్ ఫౌండేషన్ ద్వారా చేయిస్తున్నామని తెలిపారు. త్వరలో “పల్లె పండుగ” పేరిట జరిగే కార్యక్రమం ద్వారా గ్రామాలలో సమస్యలను గుర్తించి15 వ ఆర్థిక సంఘనిధులతో గ్రామాభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టనున్నామన్నారు. రానున్న అయిదేళ్ల కాలంలో ఓ వైపు సంక్షేమం మరో వైపు అభివృద్ధి సమాంతరంగా సాగాలన్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకి అండగా నిలిచి సంపూర్ణ మద్దతు తెలపాలని ఈ సందర్భంగా ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో ఇందుకూరుపేట టిడిపి మండల అధ్యక్షులు రావెళ్ల వీరేంద్ర నాయుడు, సీనియర్ నాయకులు దువ్వూరు కళ్యాణ్ రెడ్డి, స్థానిక టిడిపి నాయకులు సురేష్ నాయుడు, కొండూరు సుధాకర్ రెడ్డి, దేవిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి జనసేన నాయకులు గుడి హరికుమార్రెడ్డి, బిజెపి నాయకులు కైలాసం శ్రీనివాసులు రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

శ్రీ సత్యమ్మ తల్లి సేవలో దివిటి చీఫ్ ఎడిటర్ ఎం.ప్రభాకర్ రెడ్డి

ఆలయ మర్యాదలతో సన్మానించిన ఆలయ చైర్మన్ పులి సత్యనారాయణ రెడ్డి

విశాలాంధ్ర- పీలేరు : వాల్మీకిపురం మండలం గండబోయనపల్లెలో వెల సిన శ్రీ సత్యమ్మతల్లి అమ్మవారిని విజయదశమి పర్వదినం సందర్భంగా దివిటి మాసపత్రిక ప్రధాన సంపాదకులు,పీలేరుకు చెందిన ఎం.ప్రభాకర్ రెడ్డి సతీ సమేతంగా దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ చైర్మన్ పులి సత్యనారా యణ రెడ్డి కమిటీ సభ్యులతో కలసి ఆలయ మర్యాదలతో దివిటి న్యూస్ చీఫ్ ఎడిటర్ ఎం.ప్రభాకర్ రెడ్డి, ఎం.సుమతి రెడ్డి దంపతులకు తీర్థ ప్రసాదాలు అందజేసి ఘనంగా సత్కరించారు. అదేవిధంగా పీలేరు నియోజకవర్గం వ్యాప్తంగా ఇక్కడికి విచ్చేసిన పాత్రికేయులను ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా సత్యమ్మతల్లి విశిష్టతను దశదిశలా వ్యాప్తి చేయడంలో జర్నలిస్టులు సహకరి స్తుండడం చాలా సంతోషంగా వుందన్నారు. నవరాత్రి ఉత్సవాలలో పాత్రికే యుల పాత్ర అభినందనీయమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, పాత్రికేయులు, అర్చకులు, భక్తులు పాల్గొన్నారు.

దళితుల అభ్యున్నతి అభివృద్ధి ఐక్యవేదిక ప్రధాన ఆశయం

విశాలాంధ్ర- పీలేరు : ఉమ్మడి చిత్తూరు జిల్లా మాల మహా నాడు ఐక్యవేదిక కార్యవర్గ సమా వేశంపీలేరు నియోజక వర్గంలోని వాల్మీకిపురం మం డలం చింతపర్తి గ్రామం కోట పల్లిలో ఉమ్మడి చిత్తూరు జిల్లా కార్యదర్శి బోధగుంటి శేఖర్ ఆధ్వర్యంలో జరిగింది. అంబేద్కర్ చిత్రపటానికి నివాళులర్పించిన పిదప నాయకులు మాలల సమస్యల పైన, వారి హక్కులు ,సమస్యల పరిష్కారానికి తీసుకోవలసిన చర్యలను గురించి చర్చించడం జరిగింది. భూమిలేని దళిత నిరుపేద కూలీలకు భూ పంపిణీ ద్వారా భూమిని కేటాయించాలని దళితులపై జరుగుతున్న లైంగిక దాడులు భౌతిక దాడులను అరికట్టాలని సమావేశానికి హాజరైన నాయకులు భవిష్యత్తులో ఈ అంశాలపై పోరాటం ప్రారంభించ బోతున్నట్లు తెలియజేశారు. కార్యక్రమంలో కోటపల్లికి చెందిన విశ్రాంత బ్యాంకు చీఫ్ మేనేజర్ వి.ముని వెంకటప్పని అన్నమయ్య జిల్లా గౌరవాధ్యక్షుడుగా నియమించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుజ్జం నారాయణ, రాయలసీమ జోన్ కన్వీనర్ రామాంజులు, అన్న మయ్య జిల్లా అధ్యక్షుడు చేనేపల్లి రమేష్ బాబు, మహిళా నాయకులు రెడ్డమ్మ, వెంకటేశ్వరమ్మ , పార్వతి వివిధ జిల్లాల నాయకులు పాల్గొన్నారు.

అంత్యంత వైభవంగా వాసవి కన్య కాపరమేశ్వరి దేవి గ్రామోత్సవం

విశాలాంధ్ర - రాపూరు : రాపూరులోని శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దసరా శరన్నవ రాత్రి ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. 13 వ తేది ఆదివా రం ఆర్యవైశ్య సంఘం అద్వార్యాన గ్రామోత్సవం అత్యంత వైభవంగా నిర్వహించారు.రాపూరు మాండ్ వీధులలో డిజె సౌండ్ సిస్టమ్‌తో కాంతరా వేషధారణలతో, కోలాటలతో,యువత ఉత్స హంతో నిర్వహించారు.ఉదయం 8 గంట లకు అమ్మవారి లడ్డు ప్రసాదం వేలం పాట జరిగింది తదుపరి గ్రామో త్సవం నిర్వహించారు.లడ్డు ప్రసాదం దాత కొల్లు మధుసూదన్ రావు,సాయి ప్రసన్న ఊరెగింపు ట్రాక్టర్ ఏర్పాట్లు దామిశెట్టి సురేష్ (బంగా రంగడి), పూలలంకరణ మెంటా వేంకటరత్నం,విజయలక్ష్మి, దుర్గాదీపిక,ఆశ్రిత లక్ష్మి,ప్రసాదాల దాత శనగపల్లి వేంకట చలపతి, జ్ఞానకుమారి, డి.జె దాత ముచ్చెలి మణి కుమార్, నాగమణి కుమారులు నిర్వహించి గ్రామోత్సవం వైభవంగా నిర్వహించారు.

నేడు (సోమవారం) ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం రద్దు

భారీ వర్షాల హెచ్చరికల నేపథ్యంలో ప్రతి సోమవారం నిర్వహించే ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని రద్దు చేస్తున్నట్లు కలెక్టర్ ప్రకటించారు. ఈ విషయాన్ని అర్జీదారులందరూ గమనించాలని ఆయన సూచించారు.

కాకానికి అభినందన తెలిపిన పిడూరు వైసిపి నేతలు

విశాలాంధ్ర -మనుబోలు: జిల్లా వైసీపీ అధ్యక్ష పదవి కాకానిని నీయ మించడంతో మనుబోలు మండలంలోని పిడూరు గ్రామ వైసీపీ సీని యర్ నాయకులు వైస్ ఎం పీపీ తిక్కవరపు వెంకట రమణారెడ్డి, మన్నెమాల సాయిమోహన్ రెడ్డి ఆదివారం మంత్రి నివాసంలో అభినందనలు తెలిపారు. ఉమ్మడి నెల్లూరు జిల్లాలోని 10 నియోజకవర్గాలతో పాటు,కందుకూరు నియోజకవర్గాన్ని కలిపి 11 నియోజకవర్గాలకు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు వై.యస్ జగన్మోహన్ రెడ్డి మాజీ మంత్రి డా కాకాణి గోవర్ధన్ రెడ్డిని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులుగా నీయమించిన శుభ సందర్భంగా మాజీ మంత్రి వర్యులు కాకాణి గోవర్ధన్ రెడ్డిని కలసి హృదయ పూర్వక శుభాకాంక్షలు తెలిపిన మన్నెమాల సాయిమోహన్ రెడ్డి, వైస్ఎంపిపి తిక్కవరపు వెంకటరమణ రెడ్డి, భాస్కర్ గౌడ్, పిడూరు గ్రామ నాయకులు, మహిళలు, కార్యకర్తలు ఉన్నారు.

సిరిపురంలో పోలేరమ్మ తల్లికి మొక్కులు చెల్లించుకున్న భక్తులు!..

భక్తిశ్రద్ధలతో గ్రామ పొంగళ్ళు పెట్టుకున్న మహిళలు..

విశాలాంధ్ర-కావలి రూరల్: కావలి మండలం సిరిపురం గ్రామంలో కొలువు తీరిన శ్రీ పోలేరమ్మ తల్లి దేవస్థానంలో ఆదివారం వందలామంది భక్తులు తరలివచ్చి పొంగళ్ళు పెట్టుకుని శ్రీ పోలేరమ్మ తల్లికి మొక్కులు తీర్చు కున్నారు. శ్రీ పోలేరమ్మ తల్లి భక్తబృందం ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. ఆ గ్రామ ఇలవేల్పైన శ్రీ పోలేరమ్మ తల్లికి ప్రతి కుటుంబం తరలివచ్చి పొంగళ్ళు పెట్టుకొని నైవేద్యం సమర్పించారు. భక్తులు టెంకాయలు కొట్టి భక్తిశ్రద్ధలతో అమ్మవారికి పూజలు చేశారు. గ్రామస్తులే కాకుండా బయట ఊరిలో నుండి తమ బంధువులు సైతం తరలివచ్చి అమ్మ వారి గ్రామ పొంగళ్ళు కార్యక్రమంలో పాల్గొన్నారు. గ్రామం నుండి అమ్మవారి దేవస్థానం వరకు మంగళ వాయిద్యములు, తప్పెట్లతో భక్తులు విరివిగా తరలివచ్చి పొంగళ్ళు పెట్టుకొని శ్రీ పోలేరమ్మ తల్లిని దర్శించుకొని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ప్రతి ఏట అమ్మవారికి పొంగళ్ళు పెట్టుకోవడం ఆనవాయితీగా జరుగుతుందని,కోరిన కోర్కెలను తీర్చే తల్లిగా శ్రీ పోలేరమ్మ తల్లికి మంచి పేరు ఉందని భక్తులు తెలిపారు.భక్తులందరికీ అన్న దానాన్ని శ్రీ పోలేరమ్మ భక్త బృందం ఏర్పాటు చేసింది. ఈ కార్యక్రమంలో వందలాది మంది భక్తులు, శ్రీ పోలేరమ్మ తల్లి భక్త బృందం సభ్యులు పాల్గొన్నారు.

తుఫాన్ హెచ్చరిక నేపథ్యంలో అన్ని ముందస్తు జాగ్రత్తలు

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు : తుఫాన్ హెచ్చరికల నేపథ్యంలో అన్ని డివిజన్లో ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లతో, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్స్, అసిస్టెంట్ ఇంజనీర్స్ తో సూపరింటెండింగ్ ఇంజనీర్ టెలికాన్ఫరెన్సులో మాట్లాడుతూ ఎక్కడ ఏ ఇబ్బంది తలెత్తకుండా అన్ని డివిజన్లో ముందస్తు జాగ్రత్తలుతీసుకోవాలని మనకు కావాల్సిన మ్యాన్ పవర్ ను ఉంచుకోవాలని, కాంట్రాక్టర్ దగ్గర పనిచేసే సిబ్బందిని, షిఫ్ట్ ఆపరే టర్లను లేబర్ ను అందుబాటులో ఉంచుకోవాలని ప్రతి ఒక్కరూ కమ్యూనికేషన్లోఉండేవిధంగా సెల్ ఫోన్ చార్జింగ్ పూర్తిగా పెట్టుకొనిఉండాలని, అవసరమైతే వాకీటాకులనుఉపయోగించుకోవాలనిఎక్కడైనా ఈదురు గాలులకు స్తంభాలు పడిపోతే వెంటనే స్తంభాలు మార్చాలని తెలిపారు.

బడుగు బలహీన వర్గాలకు అండగా ఉండాలి :మాజీ ఎమ్మెల్సీ బీదాటి రాధయ్య

విశాలాంధ్ర-కావలి : కావలి:బిసి ఐక్యత భవన్ బడుగు బలహీన వర్గాలకి అండగా ఉండాలని మాజీ ఎమ్మెల్సీ బీదాటి రాధయ్య పేర్కొన్నారు.స్థానిక కావలి కోపరేటివ్ కాలనీలో బీసీ ఐక్యత భవన్ నూతన కార్యాలయాన్ని ఆయన ప్రారంభించారు.ఈ సందర్భంగా ముందుగా స్థానిక ఆర్టిసి బస్టాండ్ ఎదురుగా ఉన్న మహాత్మ జ్యోతిరావు పూలే విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం మేళ తాళాలతో శంకు ధ్వనులతో జనరంజకంగా అక్కడ నుంచి పాదయాత్ర స్థానిక కోపరేటివ్ కాలనీలో ఏర్పాటు చేసిన నూతన బీసీ ఐక్యత భవన్ కార్యాలయానికి పాదయాత్రతో చేరుకున్నారు.ఈ సంద ర్భంగా ఏర్పాటు చేసిన సభలో మాజీ ఎమ్మెల్సీ బీదాటి రాధయ్య మాట్లాడుతూ కావలి లో బీసీ ఐక్యత భవన్ నూతన కార్యాలయం ప్రారంభోత్సవం తన చేతుల మీదుగా చేయడం చాలా సంతోషంగా ఉందని తెలిపారు. బీసీ ఐక్యత భవన్ నాయకులు బడుగు బలహీన వర్గాలకి అండగా నిలిచి వారి సమస్యల పరిష్కారానికి అండగా ఉండాలని ఆయన కోరారు.బీసీలు రాజ్యాధికారం కోసం అందరు ఐకమత్యంగా కలిసి మెలిసి పోరాడా లన్నారు. తాను ఎమ్మెల్సీగా ఎవరి అండదండలు లేకుండా స్వయం కృషితో అయ్యానని తెలిపారు. తెలుగు దేశం పార్టీ నాయకులు అడ్వకేట్ పొట్లూరు శ్రీనివాసులు మాట్లాడుతూ కావలిలో బిసి ఐక్యత భవన్ నూతన కార్యాలయం ప్రారంభం చేయడం చాలా సంతోషంగా ఉందని నాయకత్వం వహించేవారు బడుగు బలహీన వర్గాలకు అండగా ఉండాలని ఆయన కోరారు.సోమశిల ప్రాజెక్టు మాజీ చైర్మన్ మధుబాబు నాయుడు మాట్లాడుతూ కాలేజీలో చదువుకునే రోజుల్లో బీసీ స్నేహితులతో కలిసిమెలిసి పెరిగామన్నారు. ఈ కార్యక్రమంలో మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షుడు దాసరి శివాజీ బిజెపి పట్టణ అధ్యక్షుడు కుట్టుబోయిన బ్రహ్మానందం బీసీ నేతలు పద్మశాలి సంఘం రాష్ట్ర అధ్యక్షులు బాలాజీ,బీసీ ఐక్యత భవన్ గౌరవ అధ్యక్షుడు ఉరిటి గోవిందు,ప్రధాన కార్యదర్శి చిన్ని వరప్రసాద రావు,కార్యవర్గ సభ్యులు ఆవుల మంద శ్రీనివాసులు,ఆవుల శ్రీని వాసులు,కోదండపాణి,రమేష్, మధు,బీసీ నేతలు, ప్రజలు పాల్గొన్నారు.

రాజకీయ వ్యవస్థకు ఆదర్శప్రాయుడు లోక్ నాయక్

విశాలాంధ్ర -కావలి : భారతదేశ రాజకీయ వ్యవస్థకు ఆదర్శప్రాయుడు ప్రముఖ స్వాతంత్ర సమరయోధుడు సోషలిస్ట్ నాయ కుడు లోక్ నాయక్ జయప్రకాష్ నారా యణ. ప్రజా ప్రతినిధులకు రాజకీయ పార్టీ నాయకులకు ఆదర్శప్రాయుడని లోక్సత్తా ఉద్యమ సంస్థ రాష్ట్ర సమన్వయ కమిటీ సభ్యులు ఎం మాలకొండ రెడ్డి పేర్కొన్నారు. 122వ జయంతి సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ లోకనాయక్ జయప్రకాష్ నారాయణ ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం నిరంతరం కృషి చేసి అప్పటి దేశ ప్రధాని కీర్తిశేషులు ఇందిరాగాంధీ ప్రవేశపెట్టిన ఎమర్జెన్సీకి వ్యతిరేకంగా పోరాడి జైలు జీవితం అనుభవించి తదనంతరం భారతదేశంలో చేసి ఎమర్జెన్సీ వ్యతిరేకంగా పోరాడి జనతాపార్టీని ఏర్పాటు చేసి అధికారంలోకి తీసుకురావడంలో ఎనలేని కృషిచేసిన గొప్ప ప్రజాస్వామిక వాది అని నివాళులర్పించారు.

విద్యార్థులకు చికెన్ బిర్యానీ ప్యాకెట్లు వితరణ

విశాలాంధ్ర -కావలి : కావలి పట్టణం నివాసులు కావలి శాసన సభ్యులు డి.వెంకట క్రిష్ణా రెడ్డి పిఎ మామిడాల. సాయి కుమార్ సతీమణి మామి డాల.మానస జన్మ దినం సందర్భంగా కావలి పట్టణం తుఫాన్ నగర్లోని సంయుక్త సేవా సంస్థ కార్యాలయంలో చదువు కుంటున్న విద్యార్థులకు, జంగాల కాలనీలో పిల్లలకు సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు ద్వారా చికెన్ బిర్యానీ భోజనం పంపిణీ చేశారు.ఈ సందర్భంగా సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు సురేంద్ర మాట్లా డుతూ సాయి కుమార్ సతీమణి మానస పుట్టినరోజు సందర్భంగా మా సంయుక్త సేవా సంస్థ ద్వారా చదువుకుంటున్న విద్యార్థులకు, జం గాల కాలనీలో పిల్లలకు చికెన్ బిర్యానీ ప్యాకెట్లు వితరణ చేయించడం సంతోషంగా ఉందని తెలిపారు. ఈ సందర్భంగా సాయి కుమార్కి ధన్యవాదాలు తెలుపుతూ ఉన్నామని తెలిపారు.

షిరిడి సాయిబాబాకు ఘనంగా ప్రత్యేక అభిషేకాలు

విశాలాంధ్ర- మనుబోలు: స్థానిక మనుబోలు గ్రామంలోని శ్రీ శిరిడి సాయిబాబా మందిరంలో విజయదశమి పర్వదినం సందర్భంగా శనివారం బాబా వారికి ప్రత్యేక అభిషేకాలు, పూజలు నిర్వహించారు. మధ్యాహ్నం భారీ అన్న సమర్పణ కార్యక్రమం చేశారు. అర్చకులు శ్రీనివాసులు పూజలు నిర్వహించి భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమాలకు ఉభయ దాతలుగామనుబోలు గ్రామ మాజీ సర్పంచ్ కీర్తిశేషులు బొమ్మిరెడ్డి వెంకురెడ్డి, వనజాక్షమ్మ దంపతుల జ్ఞాపకార్థం వారి కుమారులు బొమ్మిరెడ్డి హరగోపాల్ రెడ్డి, ప్రభావతమ్మ, బొమ్మిరెడ్డి ధనుంజయ రెడ్డి ఉమా దంపతులు వీరి కుటుంబ సభ్యులు వ్యవహరించారు. ఈ పూజలలో అధిక అసంఖ్యలో భక్తులు పాల్గొని స్వామివారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు.

బుచ్చిరెడ్డి పాలెం పంచాయతీలో వీధికుక్కల పట్టివేత

విశాలాంధ్ర- బుచ్చిరెడ్డి పాలెం : వీధి కుక్కల నియంత్రణలో భాగంగా నగర పంచాయతీ సిబ్బంది ఆదివారం నగరంలోని పలు ప్రాంతంలో శునకా లను పట్టుకున్నారు. నగ రంలో వీధి కుక్కలు వరుస దాడులతో ప్రజలను బెంబేలేత్తిస్తున్న ఘట నపై ప్రజా ప్రతినిధులు, కౌన్సిలర్లు, పాత్రికేయుల ప్రస్తావించడంతో అధికారులు స్పందించారు. ఏబీసీ (యానిమల్ బర్త్ కంట్రోల్) ఇన్ఛార్జి మధన్ మోహన్ సూపర్వైజర్ ప్రవీణ్ నవీన్ నేతృత్వంలో పలు కాలనీల్లో కుక్కలను పట్టుకున్నారు. ప్రత్యేక బృందాలు ప్రతిరోజూ ఒక్కో ఏరియాలో తిరుగుతాయని కమిషనర్ చంద్రశేఖర్ రెడ్డి తెలిపారు. నగరవాసులకు కుక్కలతో ఇబ్బందులు ఉంటే చెప్పాలని సూచించారు.

పిల్లలకు నిత్యావసర వస్తువులు వితరణ

విశాలాంధ్ర -కావలి : కావలి పట్టణం తుఫాన్ నగర్లోని సం యుక్త సేవా సంస్థ కార్యా లయంలో ఆ సంస్థ సంర క్షణలో ఉన్న పిల్లలకు నిత్యా వసర వస్తువులు,బియ్యం, ప్రతి నెలా పోస్టాఫీసు నందు నగదు జమ చేస్తున్న పాస్ పుస్తకాలు అందజేయడం జరిగింది. కార్యక్రమంలో సంస్థ గౌరవ సభ్యులు ఎమ్ వి యన్ ప్రసాదరావు, షేక్ ఖాధర్ బాషా సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు సురేంద్ర పాల్గొన్నారు. ఈ సందర్భంగా సంస్థ సభ్యులు ఎమ్వివిఎన్ ప్రసాద రావు,షేక్ ఖాధర్ బాషా మాట్లా డుతూ సంయుక్త సేవా సంస్థ ద్వారా పేద పిల్లల్ని సంరక్షించడం అభినందనీయమని పేర్కొన్నారు.సంయుక్త సంరక్షణలో ఉన్న పిల్లలు ఎంతో ఇష్టంగా చదివి ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని సూచించారు. పిల్లల్ని దత్తత తీసుకోని సహాయం అందజేస్తున్న దాతలను అభినం దించారు. సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు సురేంద్ర మాట్లాడుతూ పేద పిల్లల్ని సంరక్షిస్తున్న దాతలు డాక్టర్ బి రాజేంద్ర ప్రసాద్ - రాధ దంపతులకు, డాక్టర్ బి సతీష్ - డాక్టర్ పి ఉషారాణి దంపతులకు, డాక్టర్ కె ఆనంద్ కుమార్ - డాక్టర్ టి మాధవీలత దంపతులకు, డాక్టర్ పి పద్మజకి, డాక్టర్ పార్థసారథి రాజు -డాక్టర్ ఉషారాణి దంపతులకు, డాక్టర్ జాహ్నవికి,డాక్టర్ పి శ్రీధర్ - డాక్టర్ కె ఝాన్సీ దంపతు లకు,యమ్.నితిన్ కుమార్ - నిఖిల దంపతులకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేస్తూ ఉన్నామని తెలిపారు.

కావలి పట్టణ ప్రజలకు విద్యుత్ శాఖ విజ్ఞప్తి

విశాలాంధ్ర-కావలి : ఏపీ వైపు దూసుకొస్తున్న తుఫాన్. ఈదురు గాలు లతో కూడిన భారీ వర్షాలు కురుస్తాయి. ముందు జాగ్రత్తగా ప్రజలు మంచినీరును ట్యాంకుల్లో నింపుకోవాలని, అలాగే మీ ఏరియాలో పెద్ద చెట్లు ఒరిగి ఉంటే ఆ ఏరియా లైన్ మాన్ గాని సమాచారం ఇవ్వాల్సిం దిగా అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ వై. వసంతరావు కోరారు. శ్రీనివాసులు రెడ్డి (కావలి రూరల్)9440812056

బాధితులకు అండగా షైన్ ఫౌండేషన్- రహీమ్

విశాలాంధ్ర -కందుకూరు రూరల్: కందుకూరు షైన్ ఫౌండేషన్ ఆధ్వ ర్యంలో దుస్తులు పంపిణీ చేశారు. ఊరిబయట శివారు ప్రాంతాల్లో నివసిస్తున్న పేదలు ఈ మధ్య కురి సిన వర్షాలకు బట్టలు లేక ఇబ్బం ది పడుతున్నారని తెలుసుకున్న షైన్ ఫౌండేషన్ వెంటనే స్పందించి వారికి దుస్తులు పంపిణీ చేశారు. ఫౌండేషన్ ప్రెసిడెంట్ రహీమ్ మాట్లాడుతూ ఈ సంస్థ మన అంద రిది, నిరుపేదలను ఆదుకోవడమే ప్రధాన లక్ష్యం, అందరి సహాయ సహకారాలతో పేదలకు సంస్థ అండగా నిలుస్తోందన్నారు.ఈ కార్య క్రమంలో కరిముల్లా, నయీమ్ భాష, మస్తాన్, డాక్టర్ రాయ్ ఉన్నారు.

అనాధ శవానికి అంత్యక్రియలు..

విశాలాంధ్ర-కావలి రూరల్ : కావలి మండలం అన్నగారి పాలెం పంచాయితీ నడింపల్లి గ్రామంలో కల్లగుంట.సాయి రామ్ రెడ్డి (76) ఆదివారం మరణించారు. ఆయనకు బంధువులు ఎవరూ లేకపోవడంతో అంత్యక్రియలు నిర్వహించడానికి ఎవరు ముందుకు రాలేదు. ఈ విషయం తెలుసుకున్న పంచాయతీ కార్యదర్శి షేక్ అబ్దుల్ సమద్ సంయుక్త సేవా సంస్థ బాధ్యులు సురేంద్రకి తెలిపారు. సంస్థ సభ్యులైన డాక్టర్ నళినీ పద్మ, తన్నీరు రవి కుమార్, అళహరి రామక్రిష్ణ, వేమూరు.సురేష్ బాబు, సిద్దార్ధ మణికంఠ,జి లిఖిత సహకారంతో నెల్లూరు పార్లమెంట్ తెలుగు యువత కార్యదర్శి పెనుబాపల వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో నడింపల్లి గ్రామస్తులు వెంకయ్య, రమణ, రామకృష్ణ, రామారావు, శీను, నరసింగరావు, నగేష్, ధను సహకారంతో అనాధ శవానికి అంత్యక్రియలు నిర్వహించారు. అనాధ శవానికి అంత్యక్రియలు చేసి మానవత్వం చాటుకున్న సంయుక్త సేవా సంస్థ బాధ్యులు సురేంద్ర, సంస్థ సభ్యులకు, నడింపల్లి గ్రామానికి చెందిన పెనుబాపల.వెంకటేశ్వర్లుకు నడింపల్లి గ్రామస్తులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

అల్లిపురం డంపింగ్ యార్డ్ పరిశీలన

విశాలాంధ్ర- నెల్లూరు కార్పొరేషన్ : నెల్లూరు నగరంలోని అల్లిపురం వద్ద ఉన్న నగరపాలక సంస్థ డంపింగ్ యార్డ్ ను కమిషనర్ సూర్య తేజ పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ చైర్మన్ కృష్ణయ్య ఆదివారం పరిశీలించారు. తొలుత కమిషనర్ సూర్య తేజ పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ చైర్మన్ కృష్ణయ్యను మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం వారిద్దరు అల్లీపురంలోని డంపింగ్ యార్డ్ ను పరిశీలించారు. అక్కడే ఉన్న ఎస్టీపీని కూడా తనిఖీ చేసి అది పనిచేసే విధానాన్ని అడిగి తెలుసుకున్నారు. అక్కడి నుంచి పాత మున్సిపల్ కార్యాలయం వద్ద ఉన్న వెహికల్ షెడ్‌ను తనిఖీ చేశారు. అక్కడ ఉన్న చెత్త తరలించే వాహనాలను తనిఖీ చేశారు. వారి వెంట ఎంహెచ్ఓ చైతన్య, పలువురు ఇంజనీరింగ్ అధికారులు, ఎల్ అండ్ టి సిబ్బంది ఉన్నారు.

తుఫానుప్రభావితప్రాంతాలలో ప్రత్యేకఅధికారులనియామకం

విశాలాంధ్ర బిట్రగుంట: రాబోవుమూడురోజులలో నెల్లూరు జిల్లాకు తుఫాన్ తాకిడి కారణంగా భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున ఆయా మండలాలలోని అధికారులను అప్రమత్తం చేస్తూ జిల్లా కలెక్టర్ ఇచ్చిన టెలికాన్ఫరెన్స్ ఆదేశాల మేరకు బోగోలు మండలంలోని అన్ని గ్రామ పంచాయతీలకు ప్రత్యేక అధికారులను నియమించినట్లు మండల పరిషత్ అభివృద్ధి అధికారి సుబ్రహ్మణ్యం ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు ఆయా సచివాలయాలలోని పంచాయితీ కార్యదర్శులు సిబ్బంది తదుపరి ఆదేశాలు వచ్చేవరకు అందుబాటులో ఉండాలని ఆదేశించాడు.

ఐక్యతకు కాపులు నిదర్శనం : సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి

విశాలాంధ్ర-ముత్తుకూరు : మత్స్యకార కాపులు ఎక్కడ ఉన్న అందరూ కలిసికట్టుగా ఐక్యంగా ఉంటారని అందువల్లే ఆ శ్రీరామ చంద్రుని ఆశీస్సులు వారికి ఎల్లవేళలా ఉంటాయని సర్వేపల్లి శాసనసభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి తెలిపారు. శనివారం దసరా పండుగ సందర్భంగా కృష్ణపట్నం గ్రామంలోని ఆర్కాట్ పాలెంలో మత్స్యకార కాపుల పట్టాభిషేక కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి ప్రత్యేక ఆహ్వానితులుగా హాజరయ్యారు. స్థానిక సీతారాముల ఆలయంలో జరిగిన ప్రతి ఒక్క పూజలలో ఆయన పాల్గొన్నారు. అలాగే కొత్తగా గ్రామ కాపులుగై ఎన్నుకోబడిన వారిని ఆయన శాలువాలతో సన్మానించారు. తల గ్రామ్ కాపుగా కటారి సీనయ్య, పెదకాపు గా ఆవుల గోవిందయ్య, నడిపి కాపు గా బుచ్చింగారి పోలయ్య, చిన్న కాపు గా కొండూరు ఏడుకొండలు, మోతాది కాపుగా కోడూరు రాఘవయ్య, పూజారి కాపుగా అక్కయ్య గారి కనకయ్య లను ఆర్కాట్ పాలెం మత్స్యకారులు ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి మాట్లాడుతూ సముద్ర తీరం వెంబడి జీవనం సాగిస్తూ, సముద్రం పై ఆధారపడి జీవించే మత్స్యకారులు తీరం వెంబడి అనేక గ్రామాలు ఉన్నాయన్నారు. ఎక్కడ ఉన్నా వారంతా ఐక్యంగా ఉండి వారి కార్యకలాపాలను చేసుకోవడం ఆనవాయితీగా ఉంటుందన్నారు. ఈ సందర్భంగా బీపీసీఎల్ పైపులైను గ్రామం మధ్యలో నుంచి కాకుండా రిలయన్స్ భూముల్లో గేయాలని గ్రామస్తులు కోరగా తాను పరిశీలించి వారికి న్యాయం జరిగేలా చేస్తారని వారికి హామీ ఇచ్చారు. అలాగే స్థానిక సంస్థలు కూడా ఆయన దృష్టికి తీసుకొని రాగా వాడిని కూడా పరిశీలించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షులు పల్లం రెడ్డి రామ్మోహన్ రెడ్డి, నాయకులు ఈదురు రామ్మోహన్ రెడ్డి, ఏకొల్లు కోదండరామయ్య, రాగాల శివకృష్ణ, ఏడుకొండలు, అక్కయ్యగారి ఏడుకొండలు, పల్లంరెడ్డి శ్రీధర్ రెడ్డి, పసుపులేటి గోవిందయ్య, తదితరులు పాల్గొన్నారు.

చెరువు కట్ట పనులకు శంకుస్థాపన

విశాలాంధ్ర - దగదర్తి : మండలంలోని శ్రీ రామపురం (పెదపుత్తేడు)గ్రామ పంచాయతీలోని చెరువుకు సంబంధించిన చెరువు కట్ట, ఇతర మరమ్మత్తుల పనులకు శనివారం శంకుస్థాపన చేశారు. కావలి ఎమ్మెల్యే కావ్య క్రిష్ణారెడ్డి ఆదేశాల మేరకు టీడీపీ రాష్ట్ర కార్యదర్శి పమిడి రవికుమార్ చౌదరి ఆధ్వర్యంలో కొండూరు శేషా రెడ్డి అధ్యక్షతన పనుల ప్రారంభానికి శ్రీకారం చుట్టారు. టెంకాయ కొట్టి జెసిబి తో పనులు ప్రారంభించారు. చెరువు కట్ట పనులు ప్రారంభించడంతో రైతులు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో దగదర్తి మండల అధ్యక్షులు అల్లం హనుమంతురావు, ప్రధాన కార్యదర్శి చేజర్ల ఇబ్రిన్, బిటి శ్రీనివాసులు రెడ్డి, రవికృష్ణా రెడ్డి, కిరణ్ రెడ్డి, మాచు రవీంద్ర నాయుడు, ప్రభాకర్ రెడ్డి, మల్లికార్జున రెడ్డి, రత్నం, హాజరత్తయ్య, శ్రీహరి నాయుడు, పులి శీనయ్య, సురేష్, రవి కిరణ్, చంటి, డబ్బు రమణయ్య, రాధాకృష్ణారెడ్డి, గాలి రమేష్, రైతులు, తెలుగు దేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

ఎమ్మెల్యేకు రూ.30000 విరాళాలు అందజేత

విశాలాంధ్ర-కందుకూరు రూరల్ : కందుకూరు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు పిలుపుతో విజయవాడ వరద బాధితులకు తమ వంతుగా పలువురు సాయం చేస్తూ దాతృత్వం చాటుకుంటున్నారు. కందుకూరు పట్టణానికి చెందిన తల్లపనేని నర్సింగరావు 10000 కందుకూరు మండలం మోపాడు గ్రామానికి చెందిన తోకల రవికుమార్ 10,000 కందుకూరు మండలం మండలం పంటవారి పాలెం గ్రామానికి చెందిన మన్నం రమణయ్య 10,000 విరాళాన్ని వరద బాధితుల కోసం... ఆదివారం ఎమ్మెల్యే నాగేశ్వరరావుకు అందించారు. మొత్తంగా 30000 విరాళాలను దాతలు అందజేశారు. వీరందరినీ ఎమ్మెల్యే అభినందించారు.

భార్య కాపురానికి రాలేదని భర్త ఆత్మహత్య

విశాలాంధ్ర-కావలి రూరల్: పుట్టింటికి వెళ్లిన భార్య కాపురానికి రాలేదని మనస్తాపం చెంది భర్త పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్న సంఘటన కావలి మున్సిపాలిటీ పరిధిలోని చౌదరి పాలెంలో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాలు మేరకు కావలి మున్సిపాలిటీ పరిధిలోని చౌదరిపాలెం గ్రామానికి చెందిన కోడెల ఆంజనేయులు కుమారుడు కోడెల సాయికార్తీక్ ,(26) సం.లు సుమారు సంవత్సరం కిందట వివాహం చేసుకున్నారు, మృతునికి సంవత్సరం నెల కిందట బాబు జన్మించినట్లు తెలిసింది., ప్రస్తుతం సాయి కార్తీక్ భార్య వాళ్ళ తల్లిదండ్రులు ఇంటి దగ్గర ఉంటుంది., మృతుడు తన భార్యను 1వ నెలలో బాబును తీసుకొని కాపురానికి రమ్మని అడిగినట్లు, అతని భార్య 3వ నెలలో వస్తానని చెప్పటంతో అందుకు మనస్థాపం చెంది సాయికార్తీక్ 8.వ తేదీన మధ్యాహ్నం రెండు గంటలకు పురుగుమందు త్రాగటం జరిగిందని., చికిత్స నిమిత్తము కావలి హాస్పిటల్ లో చేర్చి అనంతరం మెరుగైన చికిత్స నిమిత్తం నెల్లూరు నారాయణ హాస్పిటల్‌కి తీసుకొని వచ్చి చేర్పించారు.చికిత్స పొందుతూ ఆదివారం సాయి కార్తీక్ చనిపోయినట్లు రిపోర్టులో తెలిపారు. కావలి రూరల్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

కాంట్రాక్ట్ అధ్యాపకుల సమస్యలు పరిష్కరించాలి

మంత్రి లోకేష్‌ను కలిసి వినతి పత్రం అందజేసిన జేఏసీ నాయకులు

విశాలాంధ్ర-నెల్లూరు కార్పొరేషన్ : కాంట్రాక్ట్ అధ్యాపకుల సమస్యలు పరిష్కరించాలని కాంట్రాక్టు లెక్చరర్స్ జేఏసీ నాయకులు మంత్రి లోకేష్ ను కోరారు. ఉండవల్లిలో మంత్రి లోకేష్ ను జేఏసీ నాయకులు కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంట్రాక్టు లెక్చరర్ల రెగ్యులరైజేషన్ ప్రక్రియ ఎన్నికల కోడ్ కారణంగా ఆగిపోయింది. దీనిని తిరిగి కొనసాగించి 3618 మంది కాంట్రాక్ట్ జూనియర్ లెక్చరర్ లను రెగ్యులర్ చేయాలని కోరారు. జూనియర్, డిగ్రీ కళాశాలలో పనిచేసే నాన్ టీచింగ్ క్యాడర్ నుంచి ఒకేషనల్ జూనియర్ లెక్చరర్ 25% కోటా ప్రమోషన్స్ (250 కి పైగా పదోన్నతులు చేపట్టనున్నారు) విషయంలో ప్రస్తుతం పని చేసే ఒకేషనల్ కాంట్రాక్టు జూనియర్ లెక్చరర్ పోస్టులను మినహాయించి...వారి ఉద్యోగానికి ముప్పు లేకుండా నష్టం వాటిల్లకుండా చర్యలు చేపట్టాలని విజ్ఞప్తి చేశారు. ఎటువంటి భద్రతా, బెన్ఫిట్ లేకుండా పనిచేస్తున్న కాంట్రాక్టు లెక్చరర్ల సర్వీసును ప్రస్తుతం ఉద్యోగ విరమణ అమలులో ఉన్న 62 సం. లకు పొడిగించాలని కోరారు.అప్పటి చంద్రబాబు ప్రభుత్వం నందు 2018 సం. లో వెలువడిన ఉత్తర్వులను అనుసరించి స్వల్ప విరామంతో 12 నెలల కాలానికి జీతాన్ని పొందగా...గత విద్యా సంవత్సరం మాత్రం అనగా 2023-24 సంవత్సరానికి 11 నెలలు మాత్రమే ఇచ్చారని మే-2024 పనిచేసిన కాలానికి జీతాన్ని మినహాయించారని...కోల్పోయిన మే నెల జీతాన్ని మంజూరు చేయాలని కోరారు. మంత్రిని కలిసిన వారిలో కాంట్రాక్ట్ లెక్చరర్స్ జేఏసీ రాష్ట్ర చైర్మన్ కుమ్మరకుంట సురేష్, రాష్ట్ర కో చైర్మన్ కల్లూరి శ్రీనివాస్, వైస్ చైర్మన్ బి వీరయ్య, నాయకులు పి.ప్రభుదాస్ ఉన్నారు.

ఎమ్మెల్సీను కలిసిన డాక్టర్ సయ్యద్ ఆసిఫుద్దీన్

విశాలాంధ్ర-కందుకూరు రూరల్ : ఆంధ్రకేసరి విశ్వవిద్యాలయం ఒంగోలు, వ్యాయామ విద్య విభాగపు బాధ్యులు డాక్టర్ ఆసిఫ్ ఉద్దీన్ శనివారం ఎమ్మెల్సీ డాక్టర్ కంచర్ల శ్రీకాంత్ ను మర్యాద పూర్వకంగా కలిసి పుష్ప గుచ్చానంద చేశారు. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్లో సమకాలీన విద్యా విధానంలో ప్రస్ఫుటమవుతున్న మార్పులను, విద్యా విషయక పరిణామ క్రమ అంశాలను వారి రువురు చర్చించారు. అనంతరం డాక్టర్ ఆసిఫుద్దీన్ ఎమ్మెల్సీ డాక్టర్ కంచర్ల శ్రీకాంత్ కు దసరా శుభాకాంక్షలు తెలియజేశారు .కార్యక్రమంలో తెలుగుదేశం మండల పార్టీ బాధ్యులు నార్నే రోశయ్య తదితరులు పాల్గొన్నారు.